www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 200 బుధవారం, ఏప్రిల్ 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# దేశానికి గాంధీ, అంబేడ్కర్
# రెండు కళ్లు

బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు

ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహి ంచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లా డుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని

మిగతా2లో...

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో
# మహిళా రిజర్వేషన్లు

● చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం ● దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మిగతా2లో...

## బీహార్ నూతన సీఎంగా
# సమ్రాట్ చౌధరీ

- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్‌కుమార్ రిజైన్


2లో

## ఎపి పోలీస్ శాఖ
# కీలక నిర్ణయం

పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు

జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి


2లో

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న
# ప్రజాప్రభుత్వం

● దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ ● రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ● అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ● విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న మిగతా2లో...

## పదేళ్ల దుర్మార్గ పాలనలో
# లక్షల దోపిడీ

● కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి ● కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు ● కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో నతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ

మిగతా2లో...


## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం
# ఘనత కెసిఆర్‌దే

● గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

● అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. మిగతా2లో...



# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్–అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా మిగతా2లో...

## ప్రజలను బంట్రోతుగా
# చూస్తున్నారా?

● లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా ● ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా..? ● రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మా ట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యా ఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

మిగతా2లో...

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

వివరాలు 2లో

## నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

వివరాలు 2లో

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతు న్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తు న్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీ కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 14 :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నా యని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్లే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

**పాట్నా,14 :**బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా పాలన సాగిస్తున్న సీఎం నితీశ్‌కుమార్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నితీశ్ రాజ్యసభకు వెళ్లడంతో ముఖ్యమంత్రి రేసులో సమ్రాట్ చౌధరీ పేరు ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా , బీజేపీ సీనియర్ నేత మంగళ్‌పాండే తదితరులు సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించడంతో పార్టీ ఎమ్మెల్యేలు ఆయనను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో చౌధరీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రముఖ ఓబీసీ నేత అయిన సమ్రాట్ చౌధరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి బీజేపీ నేతగా ఆయన నిలువనున్నారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. 2017లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్ 14 :**పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయ డం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి,ఏప్రిల్ 14 :** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగింద న్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్ 14 :** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భారత రాజ్యాంగ శిల్పి అనగారిన వర్గాల ఆశ కిరణం

**విద్యా హక్కులు న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తెలంగాణ మాల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(పీపుల్స్ న్యూస్):**ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి హృదయంలో నిలిచేలా మనం అందరం ముందుకు సాగాలని అంటరానితనం వివక్షాలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ని కొని ఆడారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సుధా మల్ల రాజు .పొనగంటి శ్రీనివాస్, సుధా మల్ల బిక్షపతి, కుర్ర కుమార్, అమ్మ కుమార్, పొనగంటి అశోక్ పొనగంటి సమ్మయ్య సార్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త కొత్తూరులో ఘనంగా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుక




**నేలకొండపల్లి / ఖమ్మం/ఏప్రిల్ 14/( పీపుల్స్ న్యూస్ ):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుక కొత్త కొత్తూరులో ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలందరికీ డాక్టర్ అంబేద్కర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ... ఈరోజు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, చట్టసభల్లో, రాజకీయాల్లో, అలాగే సర్పంచులుగా ఎన్నికై రానిస్తున్నారు అంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే. అని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు, సామాజిక న్యాయం జరిగే విధంగా భారత రాజ్యాంగం హక్కులు కల్పిస్తుందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనలో పట్టుదలతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ మాలోతు కళావతి,ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, వార్డ్ మెంబెర్లు, కిషోర్, నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ లో అంబేద్కర్ ఘనంగా జయంతి వేడుకలు



**బాలానగర్ ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్):**రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా కూకట్ పల్లి పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాల సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ పార్క్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో కూడా పాల్గొని బాబాసాహెబ్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కాంటెస్టెండ్ కార్పొరేటర్ కే. రాజు ముదిరాజ్, ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. రమేష్, ప్రధాన కార్యదర్శి కే. క్రాంతి కుమార్, కే. వినయ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీటకోరు కృష్ణ, మాధురి, కిరణ్, సతీష్, హమీద్, రహీం, రవి, మధు, జంగీరు తదితర స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బండ వైష్ణవికి ఘన సత్కారం



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బండ పద్మ రాజయ్య దంపతుల కుమార్తె వైష్ణవి ముద్దుబిడ్డకి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 957మార్కులు గ్రూప్ (ఎం పి హెచ్ డబ్ల్యు) భూపాలపల్లి జిల్లా సెకండ్ టాపర్ సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశవతి రమేష్ ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె జి బి వి చిట్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న బండ వైష్ణవి ప్రైవేట్ కళాశాలకు దీటుగా చదివి 957 మార్కులు సాధించినది ఎస్సీ మాదిగ కులానికి చెందిన వైష్ణవి విద్యార్థిని విద్యార్థులు విద్యలో మరింత ముందుకు వెళ్లి అత్యుత్తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. వైష్ణవి సాధించిన ఈ విజయం గ్రామానికి, సమాజానికి గర్వకారణమని తెలిపారు. ఇక ముందు కూడా ఉన్నత చదువులు చదివి, అత్యున్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ బొమ్మకంటి వంశవతి రమేష్ అన్నారు.ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ తిరుపతి వార్డు సభ్యులు మద్దెల సువర్ణ రమేష్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు అంగన్వాడీ టీచర్లు, ఇంకా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# దళితులను వంచించిన ఈ ప్రభుత్వానికి

**మహనీయుడు అంబేద్కర్ కు నివాళులర్పించే అర్హత లేదు**
**అంబేద్కర్ జయంతి సాక్షిగా దళితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి**
**తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(పీపుల్స్ న్యూస్):**అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళితులను వంచించి చేవెళ్ల డిక్లరేషన్ పేరిట, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని ఆశ చూపి దళిత వర్గాలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు జయంతి కార్యక్రమాలు పూర్తి అయి మూడవ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి దళితులకు ఇచ్చిన హామీలు గుర్తుకు రాకపోవడం శోచనీయం అని కోగిల మహేష్ అన్నారు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దళిత బంధు బాధితులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విడుదల చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయకుండా,చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయకుండా మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వానికి అంబేద్కర్ జ్ఞానోదయం కల్పించాలని ఈ జయంతి సందర్భంగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయని, దళిత బంధు నిధులను విడుదల చేయని ఈ చేతగాని ప్రభుత్వానికి మహనీయుడు అంబేద్కర్కి నివాళులు అర్పించే అర్హత లేదు అధికార దాహం తప్ప దళితుల పట్ల,దళితులకు ఇచ్చిన హామీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు మంత్రి వర్గంలో నలుగురు దళిత మంత్రులున్న దళితులకు ఒరిగిందేమీ లేదని వారు మాత్రం కమిషన్లు దోచుకోవడం లో నిమగ్నమయ్యారని ఆయన తెలిపారు అంబేద్కర్ అభయ హస్తం అని దళితులను మోసం చేసి తూతూ మంత్రంగా అంబేద్కర్ జయంతి చేస్తూ దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు.... త్వరలోనే చేవెళ్ల లో దళిత సంఘాలతో సభ ఏర్పాటు చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామన్నారు ఈ కార్యక్రమంలో గద్దం భద్రయ్య, అశోక్,కనకం లింగమూర్తి ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ అస్తిత్వాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత

**ఘనంగా జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుక.**



**ఖమ్మం /నేలకొండపల్లి/ఏప్రిల్ 14/(పీపుల్స్ న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమాలను పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలో..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంర్పియస్ స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాసాని నాగేశ్వరావు గౌడ్ దీజ సంఘ నాయకులు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా నేలకొండపల్లి ఎస్సై సంతోష్ శీలం వెంకటలక్ష్మి , నేలకొండపల్లి సర్పంచ్ వెన్నపూసల సీతారాములు యాదవ్ మార్కెట్ యాడ్ చైర్మన్ వంగూరి ఆనందరావు మాదిగ MRPS జాతీయ కార్యదర్శి వునం బ్రహ్మయ్య బీఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు, మామిడి వెంకన్నమాజీ సర్పంచ్,పగిడి కత్తుల ఈదన్న మాదిగ, MRPS మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడవర్తి నాగయ్య సిపిఎం నెల్లూరి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కె.వి రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎటుకూరి రామారావు, సిపిఎం పార్టీ నాయకులు పాగర్తి సుధాకర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు, మారిశెట్టి వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి,చావ కిరణ్ బీజేపీ రైతు సంఘం జిల్లా నాయకులు,కాశ బోయిన అయోధ్య సిపిఐ నాయకులు తోళ్ల సురేష్ మాదిగ, వెంకన్న ఎంర్పియస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బట్టపోతుల ప్రకాశం గారు మాల మహానాడు జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు ఎంఆర్పి యస్ జిల్లా నాయకులు పసుపులేటి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనీ విభిన్న మైన కులాలు, మతాలు,సాంస్కృతులు ఒక్క భారతదేశంలో మాత్రమే ఉన్నవని వీటి అన్నింటి యొక్క అస్తిత్వాన్ని కాపాడే విధముగా దృడమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి దక్కుతుందని, ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా దేశములో కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకునే విధానము పార్లమెంటు ద్వారా రాజ్యాంగం కల్పించాలని అందులో భాగంగానే ఇప్పటికి రాజ్యాంగమును 103 సార్లు పార్లమెంటు ద్వారా సవరణలు జరిగినాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి హనుమంతరావు, వడ్లమూడి ప్రసాద్, పగిడి కత్తులు సాలయ్య, సోడే పొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానమే ఆయుధంగా మలచి కోట్లాది మందికి దిశానిర్దేశం చేసిన జ్ఞాన సూర్యుడు, భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**--పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**



**బాలానగర్ ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్):**" డా. బాబాసాహెబ్ అంబేద్కర్ఆలోచనలు మంగళవారం ఈ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఏ, బి బ్లాక్ పరిధిలోని మూసాపేట్ లోని అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్, జనతానగర్ వడ్డెర బస్తి, అల్లాపూర్ లోని సఫ్దర్ నగర్, కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్, దయారుగూడా, వై జంక్షన్, బాలానగర్ రాజు కాలనీ, ఫిరోజ్ గూడా, బోయిన్ పల్లి చౌరస్తా, హస్మత్ పేట లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు బొల్లు కిషన్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి,మేడ్చెల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాష్టంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా కొనసాగిస్తుందని అన్నారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు మేకల రమేష్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, యుగేందర్ రెడ్డి, తూము సంతోష్ పటేల్, ఆకుల నరేందర్, నరసింహా యాదవ్, చున్ను పాషా, లక్ష్మణ్ గౌడ్, రేణుక, భారతమ్మ, షహెన్‌షా, ఎడ్ల ప్రభాకర్, నర్సింగ్ రావు, కుసుమ భోగరాజు, గోవింద్ గౌడ్, శేఖర్ గజానంద్, జిల్లా శివ, జ్యోతి, రాము గౌడ్, రమేష్, ప్రసన్న కుమార్, ఇమ్రాన్, సుధాకర్ రెడ్డి, రేష్మ, హనుమంత్ రావు, కర్క నిఖిల్, రాజశేఖర్ రెడ్డి, షాహిద్, అహ్మద్, ఇమ్ము, మేకల మైఖల్, రాజేష్ గౌడ్, శ్రీధర్ చారి, జిబిన్, దళిత సంఘం సోదరులు, అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# సంజీవయ్య కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్**




**బాలానగర్ ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్):**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా బాలానగర్ లోని డి.సంజీవయ్య కాలనీలో డాక్టర్ అంబేద్కర్ విల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన మన రాజ్యాంగం వల్ల దేశంలోని ప్రతి వ్యక్తి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. రాబోయే మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా అంబేద్కర్ ఆలోచన విధానాల్లో ఒకటి మనిషి జీవితంలో మార్పు తీసుకొచ్చేది ఒక చదువు ద్వారానే అనే విషయాన్ని చాటి చెప్పారు.అంబేద్కర్ బుడుగు బలిహీనవర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ ఆయన కలలు గన్న కులమతాల అడ్డు గోడలు లేని సమ సమాజ స్థాపన కోసం మనమందరం కృషి చేసి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన సమయం ఆసన్నమైంది...ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ విల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, ఏఎం రాజమల్లయ్య, సత్యనారాయణ, పులి రామారావు, మధుసూధన్, సంజీవయ్య కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదర్శనగర్‌లో కాంగ్రెస్ నాయకుల ఐక్య సందేశం -- ప్రజాసేవే లక్ష్యం

**-- మహిళలకు చీరల పంపిణీ చేసిన జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు**






**బాలానగర్ ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఆదర్శనగర్ ప్రాంతంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ఐక్యంగా ప్రజాసేవ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ బుయ్యని శివకుమార్, ఆదర్శనగర్ సొసైటీ అధ్యక్షులు అర్వ శంకరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, సొసైటీ డైరెక్టర్‌లు రవికుమార్, చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి బాపూజీ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి. రవికుమార్, 283 డివిజన్ ఉపాధ్యక్షులు కార్యము ప్రకాష్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే. శ్యాంబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదర్శనగర్ ప్రాంత అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత, వృద్ధులు, మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ప్రాంత ప్రజలు కూడా ఈ ఐక్యతను స్వాగతిస్తూ, నాయకుల నుండి మరింత అభివృద్ధి ఆశిస్తున్నట్లు తెలిపారు.

# రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం...

-- బాలానగర్ సీఐ నరసింహారాజు



**బాలానగర్ ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్):** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోగా.. మరొకరిని ఆస్పత్రి పాలు చేసింది. హెల్మెట్ ధరించక పోవడమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోమ వారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఐడిపిఎల్–జగద్గిరిగుట్ట రోడ్డుపై ఈ విషాదం చోటుచేసుకుంది. దేవమ్మ బస్తీకి చెందిన ముద్దుల ప్రశాంత్ (28) అనే యువకుడు ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు మునిగాల తారక్ (23)తో కలిసి బైక్‌పై జగద్గిరిగుట్ట వైపు వెళ్తుండగా.. బీజేఆర్ నగర్‌లోని నిజాం హోటల్ సమీపంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో వాహనం వీరిని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ప్రభావంతో బైక్ వెనుక కూర్చున్న ప్రశాంత్ గాలిలోకి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో రక్తస్రావం ఎక్కువగా జరిగింది. బైక్ నడుపుతున్న తారక్‌కు కూడా తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి బాధితులను బి.బి.ఆర్ ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రశాంత్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాద సమయంలో ఇద్దరూ హెల్మెట్ ధరించలేదని, ఒకవేళ హెల్మెట్ ఉండి ఉంటే ప్రశాంత్ ప్రాణాలు దక్కేవని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి సోదరి నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎదురుగా వచ్చిన వాహనదారుడు రాజేష్ బాబు నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలానగర్ సీఐ నరసింహరాజు ఇలా హెచ్చరించారు.. "బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. చిన్న జాగ్రత్త మీ ప్రాణాలను కాపాడుతుంది. అతివేగంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు."

# అంబేద్కర్ ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి

తహసిల్దార్ గిరిబాబు



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:: అంబేద్కర్ ఆశయాలు అమలు చేయడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటోకు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన ఘన కీర్తి మరువలేనిదని, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్మరియమైనదని కొనియాడారు. చదువు, సమీకరించు, పోరాడు, అనే నినాదంతో అంబేద్కర్ యువతను జ్ఞానాన్ని పెంపొందించే వారిని తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు యువజన సంఘాలు, మహిళా సంఘాలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పాటుపడాలని వక్తలు కోరారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.



**సనత్ నగర్,ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సనత్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జీవి సుమన్ వై శ్రీనివాసరావు దళితరత్న అవార్డు గ్రహీత పొలిమేర సంతోష్ కుమార్ నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకూరి శ్రీనివాసరావు నర్సింగరావు నరేష్ ఉమా ఐలయ్య క్రాంతి కుమార్ లక్ష్మీనారాయణ ప్రవీణ్ గౌడ్ రాజకుమారి అశ్విని శివ ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లిలో ఘనంగా డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు






**కూకట్ పల్లి,ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ లో , కేపీహెచ్ బీ కాలనీ కూకట్పల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ విద్యార్థి ఐకాస చైర్మన్, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కర్ అవార్డ్ గ్రహిత ఎరవెల్లి జగన్ పాల్గొని పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి, నినాదాలతో నివాళులు అర్పించారు. అదేవిదంగా 4వ ఫేస్ లో విగ్రహానికి పూలమాల వేసి, తదనంతరం కూకట్పల్లి లో ఉన్న విగ్రహం దగ్గరకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, జై భీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. ఎల్. ప్రసాద్, కేపీహెచ్బీ దళిత ఐక్య వేదిక నాయకులు మైకేల్, ఎస్సి ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు బాబ్జి కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పవన్, బీజేపీ దళిత మోర్చా నాయకులు చిన్న దేవ సహాయం, సొలొమోన్, జాన్ మోజెస్, ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ రాహుల్ నాయక్, సాగర్, బంజారా సంఘం నాయకులు లకావత్ భానుప్రకాష్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, రూప్ సింగ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు భైరం ప్రేమ్ కుమార్, అజేయ్, ప్రదీప్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలిని మనస్వినికి ఘన సత్కారం





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :**ములుగు మండలం లోని ఇంచెర్ల గ్రామానికి చెందిన బాలిని యుగంధర్ రమ్య దంపతుల కుమార్తె పద్మశాలి ముద్దుబిడ్డ బాలిని యశస్విని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా (పోపా ) పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ, టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ, ఐ ఎస్, గర్ల్స్ సిఓఇ మడికొండ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న బలిని మనస్విని ప్రైవేట్ కళాశాల దీటుగా చదివి 990 మార్కులు సాధించినది. పద్మశాలి సమాజానికి చెందిన విద్యార్థులు విద్యలో మరింత ముందుకు వెళ్లి అత్యుత్తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. మనస్విని సాధించిన ఈ విజయం గ్రామానికి, సమాజానికి గర్వకారణమని తెలిపారు. ఇక ముందు కూడా ఉన్నత చదువులు చదివి, ఉన్నంత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, ట్రెజరర్ ఆడేపు రాజు,నక్క అశోక్ తల్లిదండ్రులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ (గువ్వల గూడెం )లో ఘనంగా జరిగిన భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ, జన్మదిన వేడుక.





**అంబేద్కర్ నగర్(గువ్వల గూడెం)/నేల కొండపల్లి/ఏప్రిల్14/(పీపుల్స్ న్యూస్ )**గువ్వల గూడెం అంబేద్కర్ నగర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుక అంబేద్కర్ యూత్, పిల్లలు పెద్దలు, నాయకులు, అధికారుల, సమక్షంలో పండుగలా జరిగింది. బాబాసాహెబ్ జయంతి వేడుకలో ముఖ్యఅతిథిగా ఎస్సై సంతోష్, గ్రామ సర్పంచ్, రావెళ్ల జ్యోతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు, పిల్లలందరూ కేక్ కటింగ్ చేసి అందరికీ పంచారు. పాటలు ధ్వనిస్తుండగా, గ్రామమంతా జై భీమ్, జై భీమ్, నినాదాలతో ర్యాలీ చేశారు. ముఖ్యఅతిథి సర్పంచు రావెళ్ల జ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రజలందరూ తమ వంతుగా అభివృద్ధి పథంలో వెళ్లాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే దిక్సూచి అని ఉద్ఘాటించారు నేటి యువత భారత రాజ్యాంగ హక్కులను సాధించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వంగూరి దశరథ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు జిల్లపల్లి నాగేశ్వరావు, ఆర్ఎంపి వెంకటేశ్వర్లు, దున్న మధు, వీరబాబు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు

# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు , ఇద్దరు అరెస్ట్





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయక నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగిస్తున్న ట్రివియల్ చాప్టర్ సంస్థ కి చెందిన ఇద్దరు వ్యక్తులను జూబ్లీ హిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల ప్రకారం..... చాలా మంది నుండి యూరప్ (గ్రీస్/రొమేనియా)లో వర్క్ వీసా ఇప్పిసామని నమ్మించిన ఈ సంస్థ, ఒక్కరి నుండి ?5,00,00 నుండి 4,00,000 వరకు వసూలు చేసింది. డబ్బు తీసుకున్న తర్వాత నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి, ఆపై ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించకుండా బాధితులను మోసం చేశారు. నిందితులు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా తాము ప్రొఫెషనల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అని ప్రచారం చేసుకునేవారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి ఎలాంటి ఆర్ఎ లైసెన్స్ లేకపోయినప్పటికీ, గ్రీస్, ఇటలీ, సెర్బియా వంటి దేశాల్లో ఉద్యోగాల పేరుతో బాధితుల నుండి ?50,000 నుండి ?4,00,000 వరకు వసూలు చేసేవారు. నమ్మకం కలిగించడానికి ఆన్‌లైన్ టెంప్లేట్ల ద్వారా సృష్టించిన నకిలీ "వర్క్ ఆథరైజేషన్" లేఖలను ఇచ్చేవారు భాధితుల నుంచి ఫిర్యాదులు అందుకున్న పోలీసులు ట్రివియల్ చాప్టర్ సౌత్ జోన్ వైస్ ప్రెసిడెంట్ లంక నిరుపమ, తెలంగాణ రీజినల్ మేనేజర్ మామిడి అరుణ్ రాజ్ లను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఎనిమిది మంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.గతంలోనూ ఈ సంస్థపై కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు రికార్డులు చెబుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకునే వారు అధికారిక ఈ మైగ్రెట్ పోర్టల్ ద్వారా ఏజెంట్ల వివరాలను సరిచూసుకోవాలని, నకిలీ ఆఫర్ లెటర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు

# కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి డిజిపి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిపితో పాటు ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి బి.చైతన్య రెడ్డిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ గౌరవ వందనం సమర్పించారు.

# ఘనంగా డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాలానగర్, ఏప్రిల్ 14 ( పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం బాలానగర్ హెచ్.ఎ.ల్ లో సౌత్ గేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద హెచ్.ఎ.ల్ భీమ్ ఆర్మీ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ సభ్యులు తమ్మిడి మహేందర్, భాస్కర్, వెంకటాద్రి , కర్క నాగరాజు, సురేష్, శశి, వెంకటేష్, రాజేందర్ బాబు,సురేష్, విజయ్, చక్రవర్తి,తదితరులు పాల్గొన్నారు

# డిజిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకల్లో డిజిపి కార్యాలయానికి చెందిన పలువురు పోలీసు అధికారులు , ఇతర సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. రాష్ట ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకలను నిర్వహించారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**జిన్నారం,ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగాఅంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసి కో లన్ బాల్రెడ్డి , కౌన్సిలర్ హనుమంత రెడ్డి , మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి , యాది రెడ్డి లు పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు నాగేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు స్పీకర్, హోం మంత్రి



**అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 14:** నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభి ంచారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజ న పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభిం చారు. ?హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసం గాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటా యని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియా డారు. అయ్యన్న పాత్రుడు నా రాజకీయ గురువు: హోం మంత్రిఅయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవి తాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.

# ఇలా చేస్తే అమరావతికి తిరుగుండదు.. మావిగన్‌పై చర్చ వేళ చంద్రబాబుకు విజయసాయి రెడ్డి సలహాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరా వతికి సంబంధించి మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మావిగన్ ప్రతిపా దనపై చర్చ జరుగుతున్న వేళ.. విజయ సాయిరెడ్డి రాజ ధాని అంశంపై కొన్ని సల హాలు, సూచనలు చేస్తూ చేసిన ట్వీట్ చర్చ నీయాంశమైంది. బెంగ ళూరును 1537లో కెంపె గౌడ, హైదరాబాద్‌ను 1591లో మహ మ్మద్ కులీ కుతుబ్‌బు షా, చెన్నైని 1639 బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఫ్రాన్సిస్ డే ఆధ్వర్యంలో స్థాపించిందన్నారు. ఈ మూడు మహానగరాలుగా మారడానికి వందల సంవత్సరాలు పట్టిందని.. బెంగళూరు 500, హైదరాబాద్ 430, చెన్నైకి 380 ఏళ్లు పట్టింది అన్నారు. ఈ మూడు నగరాలు హడావిడిగా నిర్మించలేదని.. తరతరాలుగా రూపుదిద్దుకునా ్నయన్నారు. అమరావతి ని అప్పుల డబ్బుతో, గొప్ప భ్రమలతో రాత్రికి రాత్రే నిర్మించలేమ న్నారు విజయసాయిరెడ్డి. ముఖ్యంగా ప్రస్తుతం



రాజధాని గురించి చెప్పుకుంటున్నట్లుగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ (స్వయం సమృద్ధి) కాదన్నారు. అందుకే ముందుగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన గృహాల వంటి ప్రాథమిక సౌకర్యాలను నిర్మించాలన్నారు. అమరావతిలో నిర్మాణాలను అక్కడితో ఆపేసి.. ప్రజలు, వ్యాపారాలు, కాలంతో పాటు అమరావతి సహజసిద్ధంగా ఎదగనివ్వాలని సలహా ఇచ్చారు. రాజధాని నగరం అప్పులతో కాకుండా, బలంతో ఎదగాలన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లు, భారీ మౌలిక సదుపాయాలపై ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు చేయడం దార్శనికత కాదని, అది ఆర్థికంగా దుబారా అవుతుందన్నారు విజయసా యిరెడ్డి. అనవసరంగా ఖర్చు చేసే ప్రతి రూపాయి రేపు ఆంధ్రప్రదేశ్ ప్రజలపై భారం అవుతుందన్నారు. ఆదాయం రాని ప్రాజెక్టులకు ఇచ్చే రుణాలు మంచిది కాదని.. పైగా అవి ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతాయ న్నారు. పరిపాలనకు కార్యాచరణ అవసరం ఉందని.. మౌలిక సదుపాయాలపై ఇష్టం వచ్చినట్లుగా ఆడంబ రమైన నిర్మాణం కాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం జాగ్రత్తపడకపోతే అమరావతి ఒక ఆదర్శ రాజధానిగా కాదు.. ఒక భారీ దుబారా ప్రాంతంగా మారే విజయసాయి రెడ్డి. మరోవైపు అమరావతిలో సామాజిక న్యాయం కోసం ధర్మదీక్ష చేస్తున్న భారత చైతన్య యువజన () పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ బోడె రామచంద్ర యాదవ్‌కు తన సంపూర్ణమైన మద్దతు తెలియచేస్తున్నాను అంటూ మరో విజయసాయిరె ఒడ్డి ట్వీట్ చేశారు. విజసాయిరెడ్డి త్వరలోనే మీడియా రంగంలోకి అడుగుపెట్టబోతున్నట్లు ఇటీవల ప్రకటించర్శ.

# అంగన్వాడి టీచర్లకి స్మార్ట్ ఫోన్లు అందజేత












**ఖమ్మం,ఏప్రిల్ 14 (పీపుల్స్ న్యూస్) :** ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేటివ్, చేనేత , టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి లు పాల్గొని అంగన్వాడి టీచర్లకి స్మార్ట్ ఫోన్లు , దుర్గాబాయి శిశు వికాస కేంద్రం విద్యార్థులకు ఎంపీహెచ్డబ్ల్యు / డ్రోన్ ట్రైనింగ్ /కంప్యూటర్ /ట్రైలరింగ్ , బ్యూటిషియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. అనంతరం ఖమ్మం జిల్లాలోని దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళా ప్రాంగణాన్ని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి మహిళా ప్రాంగణ అధికారి విజేతతో కలిసి సందర్శించి,క్లాస్ రూమ్స్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మహిళా ప్రాంగణ అధికారి విజేత,మున్సిపాల్ కమీషనర్ అభిషేక ఆగస్త్యా, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,కార్పొరేటర్ మంజుల , కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన విధ్వంసం.. మొదలైన పునర్నిర్మాణం: మంత్రి పార్థసారథి



**అమరావతి, ఏప్రిల్ 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడ ుతున్నారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో జరిగిన ప్రెస్‌మీట్‌లో కార్యక్రమంలో మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రిపార్థసారథి మాట్లాడు తూ. 'గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవిం చాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతు ల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతి పక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించ డంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతు న్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యాని కి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని అన్నారు.

# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం



**అమరావతి, ఏప్రిల్ 14:** జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోం దని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మార బోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించా మన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతు న్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికా రంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేకపోయారని అన్నా రు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకుజగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు.

# కసి, పట్టుదలతో ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించండి: మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్14 :** అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. దేశ చరిత్రలోనే మొదటి సారి.. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా



విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు: మంత్రి లోకేశ్‌మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చట ిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైక ల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతర తోడ్పాటు.. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థు లను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపే తమైన కార్యక్రమాలను రూపొంది స్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సమగ్రశిక్ష - వినూత్న ముందడు గుసాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా ర్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తో దని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృంద నికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతు న్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# అలాంటి నాయకత్వంలోనే గొప్ప నగరాలు రూపుదిద్దుకుంటాయి:

**అమరావతి, ఏప్రిల్ 14:** రాజధాని అమరావతి నిర్మాణంపై ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న(స్టాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి అభివృద్ధి, నిర్మాణంపై మాజీ ఎంపీకి బహిరంగ లేఖ రాశారు బుద్దా వెంకన్న. 'అయ్యా విజయసాయి రెడ్డి గారూ.. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందినవి అనేది నిజమే. కానీ అవి పెద్ద నగరాలుగా మారడానికి ఒక దశలో ప్రభుత్వాలు దూరదృష్టితో పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కూడా గుర్తించాలి' అని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి దీనికి ముఖ్యమైన ఉదాహరణ అని బుద్దా వెంకన్న చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా కేవలం చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్‌లో 26 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదని.. ఐటీ రంగాన్ని ఆకర్షించడానికి చేసిన



వ్యూహాత్మక నిర్ణయమని చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా అక్కడ రూ. 1 లక్ష లేని ఎకరం భూమి ధర.. నేడు రూ.100 కోట్లు పైగా పలుకుతోందని బుద్దా వెంకన్న అన్నారు. ఆ సమయంలో అది 'అవసరం లేని ఖర్చు' అని విమర్శలు వచ్చినా.. నేడు ఆ హైటెక్ సిటీ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మార్చిందని తెలిపారు. లక్షలాది ఉద్యోగాలు, ఎంతోమందికి ఉపాధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భారీ ఆర్థిక వృద్ధికి ఇది పునాది అయిం దన్నారు. దూరదృష్టి ఉన్న నాయకత్వం ముందు గానే పెట్టుబడులు పెట్టకపోతే ఇంత అభివృద్ధి సాధ్యం కాదని లేఖలో స్పష్టం చేశా రు. అమరావతి విషయ ంలో కూడా ఇదే వర్తిస్తుందన్నారు బుద్దావె ంకన్న. ముందుగా కేవలం అసెంబ్లీ, సచివాల యం నిర్మించి ఆగిపోతే అది ఒక పరిమిత ప్రభుత్వ నగరంగా మాత్రమే మిగిలిపోతుందని తెలిపారు. పెద్ద స్థాయిలో మౌలిక వసతులు, ఆధునిక డిజైన్లు, ప్రణాళికాబద్ధ అభివృద్ధి.. ఇవన్నీ కలిసి పెట్టుబడులను, పరిశ్రమలను, ఉద్యోగాలను ఆకర్షిస్తాయని వెల్లడించారు. 'అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా మారాలని ప్రజలు నిర్ణయించుకున్నారు కాబట్టే.. మిమ్మల్ని, మీ జగన్‌మోహన్ రెడ్డిని పక్కన పెట్టి చంద్రబాబు నాయుడని ఎన్నుకున్నారు. ఈ వాస్తవాన్ని మీరు గుర్తించాలి' అని పేర్కొన్నారు. రాజధాని కోసం అప్పులు తీసుకోవడం తప్పు కాదని.. అవి సరిగ్గా ఉపయోగిస్తే భవిష్యత్తులో భారీ ఆర్థిక లాభాలు తెస్తాయని టీడీపీ నేత తెలిపారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలు కూడా మొదట్లో భారీ పెట్టుబడులతోనే నిర్మించబడ్డాయని గుర్తుచేశా రు. రాజధాని నగరం అనేది కేవలం కార్యాల యాల సముదాయం కాదని... అది ఒక రాష్ట్రం ప్రతిష్ఠ, ఆర్థిక శక్తి, భవిష్యత్తు అవకాశాల కేంద్రమన్నారు. అందుకే అమరావతిని చిన్నగా ఆలోచించకుండా పెద్దగా, దీర్ఘకాల దృష్టితో నిర్మించాలని అన్నారు. ఇలాంటి విజన్ ఉన్న నాయకత్వం ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్ప నగరాలు రూపుదిద్దుకుంటాయన్నారు. ఇకనైనా అమరావతిపై అనవసరమైన దుష్ప్రచారాలు ఆపి, ప్రజలతో కలిసి అభివృద్ధికి సహకరించాలన్నారు. 'భవిష్యత్తులో మీరు కూడా మా రాష్ట్రానికి ప్రపంచ స్థాయి రాజధాని ఉంది అని గర్వంగా చెప్పుకోవచ్చు' అంటూ బుద్దా వెంకన్న లేఖలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయ నేతలు ముందుకు సాగాలి



**నంద్యాల, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి బీసీ జానర్దన్ రెడ్డి తెలిపా రు. బనగానపల్లె అవుకుమెట్ట దగ్గర అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు మనమంతా ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. నేటితరం రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నేడు అవుకుమెట్టలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా వేరే ప్రాంతానికి తరలించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఈ విగ్రహం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సరైన స్థలాన్ని ఎంపిక చేసి అక్కడ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక నాయకులతో చర్చించి, చిరకాలం గుర్తుండేలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, అనువైన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# నోయిడా అల్లర్ల వెనుక పాకిస్థాన్ కుట్ర నలుగురు అనుమానిత ఉగ్రవాదులు అరెస్ట్

**నోయిడా:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో చోటుచేసుకున్న కార్మికుల ఆందోళనల్లో పాకిస్థాన్ పాత్ర ఉన్నట్లు యోగీ సర్కార్ అనుమానిస్తోంది. కుట్ర కోణం ఉందన్న అనుమానంతో ఈ ఘటనలు ఇప్పుడు మరింత సంచలనంగా మారాయి. ఇటీవల ఉగ్రవాద అనుమానితుల అరెస్టుల నేపథ్యంలో, రాష్ట్రంలో అస్థిరత సృష్టించేందుకు బాహ్య శక్తులు ప్రయత్నిస్తున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వాహనాలు దగ్ధం- ఆస్తులు ధ్వంసం నోయిడాలో కనీస వేతనాల అమలు కోసం కార్మికులు చేపట్టిన నిరసనలు ఒక్కసారిగా హింసాత్మకంగా మారాయి. పరిశ్రమల ముందు పెద్ద సంఖ్యలో గుమిగూడిన కార్మికులు రాళ్లు విసిరి అల్లర్లు సృష్టించారు. పలు వాహనాలను తగలబెట్టి, ఆస్తులను ధ్వంసం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫేజ్-2, సెక్టర్ 60, 62, 84 ప్రాంతాల్లో అల్లర్లు తీవ్రంగా చోటుచేసుకున్నాయి. మంగళవారం తక్కువ



వేతనాలపై ఆందోళన చేస్తున్న కార్మికులు పోలీసులతో ఘర్షణపడి, రాళ్లు విసిరారు.పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్?భర్? స్పందిస్తూ, ఇది సాధారణ నిరసన కాదని అభిప్రాయపడ్డారు పక్కా ప్రణాళికతో జరిగిన కుట్రగా కనిపిస్తోందని తెలిపారు. అయితే కొంతమంది కావాలనే కార్మికులను రెచ్చగొడుతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు "కార్మికులు ఎలాంటి వదంతులను నమ్మకుండా శాంతిని పాటించాలి. సమస్యలకు హింస పరిష్కారం కాదు. ప్రభుత్వం మీ సమస్యలు వినడానికి సిద్ధంగా ఉంది" అని సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కార్మికులతో నేరుగా చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారీగా పోలీసు బలగాలు మోహరించి శాంతిభద్రతలను కట్టుదిట్టం చేశారు.హరియణా పద్ధతి పాటించాలని డిమాండ్ఇక కార్మికులు తమ డిమాండ్లపై నిలబడు తున్నారు. కనీస వేతనాలు పెంచాలని, పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని, యంత్రాంగాల కొరతను తీర్చాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని వారు కోరుతు న్నారు. ఇటీవల హరియణాలో అసంఘటిత రంగ కార్మికులకు వేతనాలు పెంచిన నేపథ్య ంలో, అదే విధంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. నోయిడాలో పరిస్థితి అదుపులోనే!ఆ డిమాండ్లే ప్రస్తుతం ఆందోళనలకు దారితీ శాయి. ప్రస్తుతం నోయిడాలో పరిస్థితి అదుపులోనే ఉందని అధికారులు చెబుతు న్నారు. అయితే ఉద్రిక్తత పూర్తిగా చల్లారలేదు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి పోలీసులు, పరిపాలనా యంత్రాంగం కృషి చేస్తున్నారు. కార్మికులతో చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఇంతలో పాకిస్థాన్? కుట్ర కోణం బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది.

# తమిళనాడు ఎన్నికలు.. బీజేపీ మేనిఫెస్టో విడుదల

**చెన్నై:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. చెన్నైలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఈ మేనిఫెస్టో విడుదల చేశారు. మంగళవారం తమిళ నూతన సంవత్సరం కావడం విశేషం. ఈ సందర్భంగా పార్ట మేనిఫెస్టో విడుదల చేయడం మంచి పరిణామం అని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, బీజేపీ నేతలు కే అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ వంటి కీలక నేతలు పాల్గొన్నారు.ఇక, ప్రజలకు అనేక ఉచిత పథకాల్ని బీజేపీ ప్రకటించింది. సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం వంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ మేనిఫెస్టో రూపొందించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. మేనిఫెస్టోలోని కీలక హామీలివి. మహిళలకు ప్రతి నెలా రూ.2,000 ఆర్థిక సాయం, ప్రతి కుటుంబానికి ఏటా రూ.




10,000 ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్, జీరో ఎఫ్ఐఆర్ రిపోర్టింగ్ సిస్టమ్ అమలు, క్రూరమైన నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, బస్సులు, స్కూళ్లు, యూనివర్సిటీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, అర్హులైన మహిళలు ఈ స్కూటర్లు కొనుక్కునేందుకు రూ.25,000 ఆర్థిక సాయం, స్వయం సహాయక గ్రూపులకు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు వడ్డీ లేకుండా రూ.50,00,000 వరకు రుణాలు, రైతులకు అదనంగా రూ.3,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో పాల్గొనే ఎద్దుల్ని పెంచేవారికి ప్రతినెలా రూ.2,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, మహిళల పేరు మీద ఇల్లు కొంటే మూడు శాతం తక్కువ స్టాంప్ డ్యూటీ విధింపు వంటివి ఉన్నాయి.

# కేంద్రానికి తమిళనాడు సీఎం స్టాలిన్ వార్నింగ్



**చెన్నై:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ వార్నింగ్ ఇచ్చారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు పాస్ చేస్తే.. భారీ ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. రెండు రాష్ట్రాల్లో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి.. బిల్లు పాస్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ కేంద్రంపై ఆయన నిప్పులు చెరిగారు. 1960 నాటి డీఎంకేను మళ్లీ పరిచయం చేస్తానంటూ కేంద్రానికి ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై ప్రమాణం చేస్తున్నానని.. తాను చేపట్టే ఉద్యమం తీవ్రంగా ఉంటుందన్నారు. ఇదే తన ఫైనల్ వార్నింగ్ అంటూ తమిళనాడు సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక వీడియోను సీఎం స్టాలిన్.. తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేశారు.

# 2029లో మహిళా కోటాను అమల్లోకి తెస్తే భారత ప్రజాస్వామ్యం మరింత బలోపేతం

**న్యూ ఢిల్లీ :**2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా కోటాను అమల్లోకి తెస్తే భారత ప్రజా స్వామ్యం మరింత బలంగా, చైతన్యవంతంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ప్రస్తుత తరుణంలో, చట్టస భల్లోనూ వారి భాగస్వామ్యాన్ని పెంచడం సము చితమని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సందే శంతో దేశంలోని మహిళలకు ప్రధాని మంగ ళవారం ఓ లేఖ రాశారు. దీన్ని తన వ్యక్తిగత ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని 2029 నుంచే అమల్లోకి తేవాలనే తమ ప్రభుత్వ ప్రతిపాదనను యావత్ భారత్‌లోని మహిళలు అభినందిస్తున్నారని ఆయన చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనను వీలైనంత త్వరగా అమ ల్లోకి తేవాలనే బలమైన నిబద్ధతతో తమ ప్రభు త్వం ఉందని మోదీ స్పష్టం చేశారు. నారీశక్తి వందన్ అధినియం చట్టానికి సంబంధించిన సవరణలు ఏప్రిల్ 16 నుంచి జరగనున్న 3 రోజుల పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో తప్పకు ండా ఆమోదాన్ని పొందాలన్నారు. ఒకవేళ ఇందులో



ఏదైనా జాప్యం జరిగితే, అది దురదృష్టకర ఘట్టంగా, భారత మహిళలకు తీరని అన్యాయంగా మిగిలిపోతుందని ప్రధాని వ్యాఖ్యానించారు.మహిళలంతా స్థానిక ఎంపీలకు లేఖలు రాయండి"చట్టసభల్లోనూ రిజర్వేషన్లు పొందడం అనేది భారతీయ వనితల హక్కు. దాన్ని పొందేందుకు ఇంకా ఆగమని వాళ్లకు మనం చెప్పలేం. దేశంలోని చట్టసభల్లో (లోక్‌సభ, అసెంబ్లీలు) మహిళలు బలమైన వాణిని వినిపించే అవకాశాలు ఏర్పడితే, దేశ ప్రజాస్వామిక వాణి సైతం మరింత బలాన్ని సంతరించుకుంటుంది. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సెషన్ సందర్భంగా రాజ్యాంగ సవరణలను ఆమోదించేందుకు నేను యావత్ దేశంలోని కోట్లాది మహిళల ఆశీర్వాదాలు కోరుతున్నాను. దీనిపై మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖలు రాయండి. ఈ చారిత్రక పార్లమెంటు సెషన్‌లో తప్పకుండా పాల్గొనమని వారిని పేర్కొన్నారు.వికసిత భారత్ నిర్మాణానికి దోహదపడే బలమైన అవకాశాన్ని మహిళలకూ మనం కల్పించాలి. ఇప్పటికే చాలా రంగాల్లో మహిళామణులు దేశానికి విశిష్ట సేవలను అందిస్తున్నారు. చాలా స్టార్టప్‌లలో సారథ్య హోదాల్లో మహిళలు ఉన్నారు. 21వ శతాబ్దంలో మానవాళి పురోగతికి దిశానిర్దేశం చేస్తున్న సైన్స్, ఆవిష్కరణల విభాగాల్లోనూ వనితలు సత్తా చాటుతున్నారు. ఈతరం యువతులు క్రీడల్లోనూ సత్తాచాటుతూ తామేంటో నిరూపిస్తున్నారు. భారత మహిళా అథ్లెట్లు గెలిచే మెడల్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వాళ్లు కొత్త రికార్డులను నెలకొల్పుతున్నారు.ఈ చట్టం అమలు కోసం యావత్ దేశ మహిళలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు" అని ప్రధాని మోదీ తెలిపారు.అంబేద్కర్ చూపిన మార్గంలోనే పయనిస్తున్నాం "ఈరోజు ఏప్రిల్ 14వ తేదీ. దీనికి భారత చరిత్రలో చాలా ప్రాధాన్యత ఉంది. ఇవాళ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని మనం జరుపుకుంటున్నాం. ఈ దేశ నిర్మాణం కోసం ఆయన ఎంతో శ్రమించారు. ఎన్నో సేవలు అందించారు. నేను ఆ మహా మనిషికి నివాళులు అర్పిస్తున్నాను. రాజ్యాంగ విలువల పరిరక్షణకు అంబేద్కర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. నేటికీ ఆయన చూపిన మార్గంలోనే మనం పయనిస్తున్నాం. ఇంకొన్ని రోజుల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వివిధ పండుగలను జరుపుకోబోతున్న ప్రజలందరికీ నా తరఫున శుభాకాంక్షలు. మీ అందరికీ ఆరోగ్యం, ఆనందం, వికాసం లభించాలని కోరుకుంటున్నాను" అని లేఖలో ప్రధాని మోదీ ప్రస్తావించారు. కాగా, 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం భారత పార్లమెంటులోని ప్రేరణా స్థల్‌లో ఉన్న భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని మోదీ నివాళులు అర్పించారు.

# దళపతి విజయ్‌కు దెబ్బ మీద దెబ్బ- కేబుల్ టీవీలో 'జన నాయగన్' ప్రసారం!

**చెన్నై:** తమిళ స్టార్ హీరో ( తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు ) దళపతి విజయ్ సినిమా రంగానికి వీడ్కోలు పలుకుతూ నటించిన ఆఖరి చిత్రం 'జననాయగన్'కి కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. రాజకీయ ప్రవేశం తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉండగా, గత కొంతకాలంగా ఈ చిత్రానికి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఇప్పటికే దీని పైరసీ సోషల్ మీడియాలో లీక్ అవ్వగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో దిగ్భ్రాంతి కలిగించే విషయం బయటకు వచ్చింది. ఇంకా విడుదల కాని ఈ చిత్రాన్ని కోయంబత్తూరులోని ఓ లోకల్ ఛానల్ ప్రసారం చేయడం షాక్‌కు గురిచేస్తోంది.లోకల్ ఛానెల్‌లో ప్రసారంఏప్రిల్ 10న 'జననాయగన్' లీక్



అయిందని చిత్రబృందం గుర్తించింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు సైబర్ పోలీసులు రంగంలోకి దిగారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ 11న కోయంబత్తూర్‌లోని 'రాసి' (రాసి ప్రైమ్ మూవీ) అనే ప్రైవేట్ కేబుల్ ఛానల్‌లో జననాయగణ్? పూర్తి సినిమాను ప్రదర్శించారు. ఇలాంటి సంఘటనలు సినీ పరిశ్రమకు ఇబ్బందికరంగా మారాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. లోకల్? ఛానల్?లో ఈ సినిమా ప్రసారం అవుతున్నట్లు తెలియగానే తెలియగానే కోయంబత్తూర్ జిల్లా టీవీకే ఉప నిర్వాహకులు ఫిర్యాదు దాఖలు చేశారు. పోలీస్ సూపరింటెండెంట్ కార్తికేయన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. ఛానల్ యజమాని పళనిస్వామి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమనూరు ప్రాంతంలో ఉన్న పళనిస్వామిని పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు. పళనిస్వామిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.పోలీసులు 'రాసి' ఛానల్ కార్యాలయాన్ని సీల్ చేసి, అక్కడ ఉన్న కంప్యూటర్లు, హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. కరుమత్తంపట్టి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాసి ప్రైమ్ మూవీ ఛానల్ యజమాని సెన్సార్ అనుమతి లేకుండానే 'జననాయగన్‌ను' చట్ట విరుద్ధంగా ప్రసారం చేశాడని పోలీసులు స్పష్టం చేశారు. మరోవైపు ఈ సినిమా లీక్‌పై దర్యాప్తు వేగవంతంగా జరుగుతోంది. సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసింది. ఎడిటింగ్ విభాగం నుంచి సినిమా లీక్ అయినట్లు వచ్చిన వార్తలను ఎడిటర్స్ యూనియన్ ఖండించింది. ఎడిటర్ ప్రదీప్ ఇ.రాఘవ్‌కు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టత ఇచ్చింది.

# ఆస్ట్రేలియా ఆర్మీ చీఫ్‌గా మహిళ.. ప్రకటించిన ప్రధాని అల్బనీస్

**క్యాన్‌బెరా:** ఆస్ట్రేలియా కొత్త చరిత్ర లిఖించ నున్నది. తొలిసారి ఓ మహిళా ఆ దేశ ఆర్మీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. సుసాన్ చీఫ్‌గా నియమించారు. ఆస్ట్రేలియా సర్కారు ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. 125 ఏళ్ల ఆసీస్ చరిత్రలో.. ఆర్మీకి తొలిసారి ఓ మహిళ అత్యున్నత పదవిలో కొనసాగనున్నది. జూలైలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం సుసాన్ కొయిలీ లెఫ్టినెంట్ జనరల్ గా ఉన్నారు. లెఫ్టినెంట్ జనరల్ సైమన్ స్టువార్ట్ స్థానంలో ఆమె తన కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. 1987లో ఆర్మీ రిజర్వ్‌లో ఆమె ఉద్యోగంలో చేరారు. కమాండ్ పాత్రలో ఆమె ఎన్నో మిషన్స్ చేపట్టారు. ఆఫ్ఘనిస్తాన్,



పశ్చిమాసియాలో ఆమె విధులు నిర్వర్తించారు. కొత్త మిలిటరీ చీఫ్‌పై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటన చేశారు. ఇది చరిత్రాత్మక సందర్భం అవుతుందని రక్షణ మంత్రి రిచర్డ్ మార్ల్స్ పేర్కొన్నారు.


# కార్మికుల నిరసనలు.. వేతనాన్ని పెంచిన యూపీ ప్రభుత్వం



**యూపీ :**వేతన పెంపు కోసం కార్మికులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపున్న నేపథ్యంలో యూపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ కేటగిరీల కార్మికుల కనీస వేతనాలను రూ.3 వేల వరకూ పెంచుతున్నట్టు ప్రకటించింది. వేతన పెంపు కోసం నోయిడా, ఘాజియాబాద్‌లో కార్మికులు నిన్న చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలోనే యూపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ ప్రకటన ప్రకారం, గౌతమ్‌బుద్ధ నగర్, ఘాజియాబాద్‌లోని నైపుణ్యాలు లేని (అన్‌స్కిల్డ్) కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెరిగాయి. ఏప్రిల్ 1 నుంచే వీటిని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. సెమీ స్కిల్డ్ వర్కర్ల కనీసం వేతనం రూ.15, 59, స్కిల్డ్ వర్కర్ వేతనం రూ.16,306కు పెరిగింది. ఇక మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో, అన్‌స్కిల్డ్ వర్కర్లు నెలవారీ వేతం రూ.13,006గా, సెమీ స్కిల్డ్ వర్కర్ల వేతం రూ.14,306గా, స్కిల్డ్ వర్కర్ నెలవారీ వేతనం రూ.16,025గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర జిల్లాల్లో పరిస్థితుల బట్టి కార్మికుల వేతనాలనూ సవరించింది.ఇది మధ్యంతర నిర్ణయమని, త్వరలో పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తామని కూడా అధికారులు పేర్కొన్నారు. కార్మిక సంస్థలు, కంపెనీ యాజమాన్యాల సంఘాలతో చర్చల అనంతరం ఆచరణాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది.ఇక నోయిడాతో పాటు ఇతర ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల్లో నిన్న నిరసనలు మిన్నంటిన విషయం తెలిసిందే. రాళ్లు రువ్వడం, ఆస్తులను ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు 350 మంది అరెస్టు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మరింత మందిని అదుపులోకి తీసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.

# అమెరికా--ఇరాన్ మధ్య మరోసారి శాంతి చర్చలు - మరో రౌండ్‌కు రంగం సిద్ధం!

**అమెరికా- ఇరాన్ :** అమెరికా- ఇరాన్ మధ్య మరోసారి శాంతి చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసినా, చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని సంకేతాలు వస్తున్నాయి. మధ్యవర్తిత్వం వహించే దేశాల సహకారంతో రెండో దఫా చర్చలకు ఇరు దేశాలు సిద్ధమవుతున్నట్లు అంతర్జాతీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇరు దేశాలు సూత్రప్రాయంగా!అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం, ఈ నెల 16న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ లేదా స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా ఈ చర్చలు జరగొచ్చని సమాచారం. అయితే సమయం, స్థలం ఇంకా ఖరారు కాలేదని అమెరికా అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ, చర్చలు జరగాలన్న విషయంపై ఇరు దేశాలు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు దౌత్యవర్గాలు పేర్కొంటున్నాయి.ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా! ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు దాదాపు 20 గంటల పాటు కొనసాగాయి. అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ తరఫున పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ చర్చలు అత్యంత గోప్యంగా జరిగాయి. సమావేశ గదిలోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది.యురేనియం శుద్ధి విషయంలో!



చర్చలు ప్రారంభంలో సానుకూలంగా సాగినప్పటికీ, చివరి దశలో విఫలమయ్యాయి. దాదాపు 80 శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. అయితే అణు కార్యక్రమాల అంశంలో విభేదాలు తలెత్తడంతో ఒప్పందం నిలిచిపోయింది. ముఖ్యంగా యురేనియం శుద్ధి విషయంలో ఇరు దేశాల మధ్య తేడాలు తీవ్రంగా కనిపించాయి. అమెరికా ప్రతిపాదన ప్రకారం, ఇరాన్ కనీసం 20 సంవత్సరాల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని కోరింది.అయితే ఇరాన్ మాత్రం ఐదేళ్లపాటు మాత్రమే ఆంక్షలను అంగీకరించగలమని తెలిపింది. ఈ అంశంపై ఎటువంటి రాజీ కుదరకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. అంతేకాకుండా, శుద్ధి చేసిన యురేనియం నిల్వలను రష్యాకు అప్పగించాలన్న ప్రతిపాదన కూడా చర్చల్లో కీలకంగా మారింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం అమల్లో ఉన్న రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం వచ్చే వారం ముగియనుంది. ఈ గడువు లోపల శాశ్వత ఒప్పందం కుదరకపోతే మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొనే ప్రమాదం ఉంది. దీంతో రెండో దఫా చర్చలు అత్యంత కీలకంగా మారాయి.యుద్ధం సమస్యలకు పరిష్కారం కాదు: ఐరాస చీఫ్అదే సమయంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ శాంతి చర్చలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తప్పనిసరిగా కొనసాగించాలని, ఎటువంటి ఉల్లంఘనలు జరగకూడదని ఆయన హెచ్చరించారు. యుద్ధం సమస్యలకు పరిష్కారం కాదని, చర్చల ద్వారానే స్థిరమైన ఒప్పందం సాధ్యమని పేర్కొన్నారు.మధ్యవర్తిత్వం వహిస్తున్న దేశాలు కూడా చర్చలను కొనసాగించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పాకిస్థాన్‌తో పాటు సౌదీ అరేబియా, ఈజిప్ట్, టర్కీ దేశాలు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంతర్జాతీయ సమాజం కూడా ఈ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఐక్యరాజ్యసమితి కోరింది. మరోవైపు, ఈ ఘర్షణ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా పడుతోంది. హర్మూజ్ సముద్రసంధి ద్వారా జరిగే వాణిజ్యం దెబ్బతినడంతో సరఫరా గొలుసులు దెబ్బతిన్నాయి. ఇంధన ధరలు, రవాణా ఖర్చులు పెరగడంతో ప్రపంచవ్యాప్తంగా జీవన వ్యయం అధికమవుతోంది. మొత్తం మీద, తొలి దఫా చర్చలు విఫలమైనప్పటికీ, మరోసారి చర్చలకు సిద్ధమవుతున్న అమెరికా-- ఇరాన్ మధ్య పరిస్థితి ఇంకా సున్నితంగానే ఉంది. కాల్పుల విరమణ గడువు ముగిసేలోపు శాశ్వత ఒప్పందం కుదురుతుందా లేదా అన్నది ఇప్పుడు అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే...ప్రపంచశాంతి !



నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం.

అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు




## ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

**విజయవాడ,ఏప్రిల్14:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

# ఇద్దరు కొత్త బౌలర్ల హవా

## ● ఓటమిలోనూ రాజస్థాన్ రికార్డు




**హైదరాబాద్,ఏప్రిల్14:** ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టు కోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. వారిద్దరి పోరాటంతో రాజస్థాన్ 159 పరుగుల వరకు చేరుకోగలిగింది. ఈ లెక్కన రాయల్స్ ఓటమిలోనూ చరిత్ర సృష్టించింది. 20 పరుగుల లోపు ఐదు వికెట్లు కోల్పోయిన ఏ జట్టు 150 పరుగుల మార్కును ఇప్పటి వరకు అందుకోలేదు. ఘోరంగా ఓడినప్పటికీ రాజస్థాన్ 150 మార్క్‌ను అందుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఇషాన్ కిషన్ (91) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. క్లాసెన్ (40) ఓ మోస్తరుగా రాణించగా.. ఆఖర్లో నితీశ్ కుమార్ రెడ్డి (28),సలీల్ అరోరా (24 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. అనంతరం 217 పరుగుల లక్ష్య ఛేదనలో హింగే, సకిబ్ ధాటికి రాజస్థాన్ రాయల్స్ విలవిల్లాడిపోయింది. ఆ జట్టు అతికష్టం మీద 19 ఓవర్లలో 159 పరుగులు చేసి ఆలౌటైంది. అయితే ఈ ఇద్దరు బౌలర్లు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించారు.

# అంబేద్కర్ ఆశయానికి వారసులెవరు విరోధులెవరు




అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు లక్షలాదిగా ప్రజలు ఆయన విగ్రహాల వద్దకు చేరుతున్నారు. దండలేసి దండాలు పెడుతున్నారు. కానీ, ఆయన ఆశయ వారసులెవరు విరోధులెవరు తేల్చుకోవలసిన సమయమిది. అంబేద్కర్‌ను పూజించే భక్తులుగా మారుతున్న సంఖ్య పెరుగుతుంది. కానీ, ఈ భక్తితో మూఢత్వం పెరిగి పరోక్షంగా చాందస వాదులకు మేలు చేస్తుంది. అంబేద్కర్ బాట నడిచే, ఆశయాలు ఆచరించే వారి సంఖ్య పెరిగితే కులనిర్మూలనకు ఉపయోగపడుతుంది. ఆయన కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. మన దేశంలో ఆయన ఆశయాలకు వ్యతిరేకులు అధికారంలో ఉండటం వల్ల ఆయన చూపించిన మార్గాలు లక్ష్యాలు తిరోగమన వైపు ప్రయాణం చేస్తున్నాయి. దేశంలో ఎక్కువమంది ప్రజలను ప్రభావితం చేసిన నేతలలో గాంధీ, అంబేద్కర్‌లు మొదటి వరుసలో ఉంటారు. అయితే గాంధీ జాతిపితగా కొలవబడితే అంబేద్కర్‌ని మాత్రం దళిత నాయకుడిగా గౌరవిస్తున్నారు. కేవలం ఒక కులం నాయకుడిగా లేదా ఉపకులం నేతగా చూస్తున్నారు.అంబేద్కర్ కులమతాలకతీతంగా పోరాడిన నాయకుడు. ఆయన లక్ష్యాలు, ఆశయాలు దేశంలో అవమానాలు, అసమానతలను రూపుమాపడానికి దిశ నిర్దేశం చేశాయి. వాటిని స్థిరీకరించాలనుకునే వారు కూడా అంబేద్కర్ విగ్రహాలకు మొక్కి ఆశయాలను తొక్కేస్తున్నారు. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ సామాజిక సమరసత వేదిక దళితుల్లో హిందుత్వ భావాలను మతవిద్వేషాలను నింపుతున్నది. అంబేద్కర్ జయంతి రోజు ఆయన చిత్రపటానికి కుంకుమ బొట్లు, కొబ్బరికాయలు, అగర్‌బత్తిలతో ఆయన హిందుత్వానికి ప్రతినిధిగా చూపిస్తోంది. ముస్లిం క్రైస్తవ మత వ్యతిరేకిగా కొలుస్తూ అంబేద్కర్‌ని ఆరెస్సెస్ హైజాక్ చేసే కుట్ర చేస్తోంది.వాస్తవంగా అంబేద్కర్ 'కులం పునాది హిందూ మతంలో ఉంది. దానిపై ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమని' చెప్పాడు. చివరికి 'పుట్టడడం నా చేతుల్లో లేదు కానీ, హిందువుగా మాత్రం చావను' అని బౌద్ధాన్ని స్వీకరించాడు.పాలక పార్టీలు అంబేద్కర్‌ను కేవలం రాజ్యాంగ నిర్మాతగా, రిజర్వేషన్ల ప్రదాతగా కొలుస్తూ ఆయన లక్ష్యాలు, ఆశయాలు ప్రజలకు అర్థం కాకుండా నిరంతరంగా శ్రమిస్తున్నాయి. ఆయన ఆశయాన్ని ఐదు పైసల వంతు ఆచరించనివాళ్లు కూడా అంబేద్కర్ విగ్రహానికి దండలు వేసి దండాలు పెడుతున్నారు. వేల ఏండ్లుగా కొనసాగుతున్న అసమానతలకు మూలమైన మనుస్మృతి తమ ప్రాచీన భారత రాజ్యాంగం అంటూ ఆరెస్సెస్ ప్రకటిస్తుంది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదంటూనే ఆయన చుట్టూ విగ్రహాల ప్రదక్షిణలు చేస్తున్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కూకటి వేళ్లతో పెకిలిస్తున్నారు. ఒక కులంవారిలో ఒకరికి పదవులిచ్చి ఇదే సామాజిక న్యాయమంటున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సిద్ధించబడుతుంది రాజ్యాంగ మూలస్తంభమైన ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిస్తున్నారు. స్వయంగా బీజేపీ మంత్రులు, ఎంపీలే 2023 పార్లమెంట్ ఎన్నికల ముందు "మాకు నాలుగు వందల సీట్లు ఇవ్వండి, భాజాప్త రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని" బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు.అంబేద్కర్ 1948లో కార్మిక వర్గానికి కనీస వేతన చట్టాన్ని రూపొందించాడు. మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించాడు. అంతకుముందు ముందే కమ్యూనిస్టుల నాయకత్వంలో బొంబాయిలో జరిగిన నూలు మిల్లు కార్మికుల పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ సంఘీభావం తెలిపాడు. నేడు ఆరెస్సెస్ కనుసన్నల్లోని బీజేపీ సర్కార్ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చింది. కార్మికుల పొట్టలు కొడుతూ, కార్పొరేట్ల బొజ్జలు నింపుతూ కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తోంది. ఇదేనా అంబేద్కర్ ఆశయాన్ని గౌరవించడమంటే1927 డిసెంబర్ 25న కర్మ గ్రహచారం పేరిట అస్పృశ్యులను పేదవాళ్లను అణిచివేస్తున్నటువంటి మనుస్మృతిని మహద్ మంచినీళ్లచెరువు పోరాటం సందర్భంగా అంబేద్కర్ తగలబెట్టాడు. స్త్రీ సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేశాడు. పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లులో స్త్రీలకు ఆస్తి హక్కు, వారసత్వ హక్కు, దత్తత హక్కు, విడాకుల హక్కు వంటివి ప్రవేశపెట్టి వారి రక్షణ కోసం నిలబడ్డాడు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించకపోతే పార్లమెంటులో ఆయన కేంద్ర క్యాబినెట్ మంత్రికి రాజీనామా చేసి బయటకొచ్చాడు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పన్నెండేళ్ల కాలంలో మహిళలపైన లైంగికదాడులు, దళితులపై దౌర్జన్యాలు, హత్యలు 250 రేట్లు పెరిగాయి.వారు అధికారాన్ని వెలగబెడుతున్న రాష్ట్రాల్లోనే అట్టడుగు వర్గాలపైన అత్యంత ఎక్కువ కొనసాగుతున్నాయి.వీటిని అరికట్టకపోగా వారిపై లైంగికాడులకు ఒడిగట్టిన రేపిస్టులకు ఆ పార్టీ నాయకులు ఘన సత్కారం చేస్తున్నారు. అంబేద్కర్ మనుస్మృతిని తగలబెడితే నేటి ఆరెస్సెస్-బీజేపీ వారసులు మనుస్మృతియే మా ప్రాచీన రాజ్యాంగమని ప్రకటిస్తున్నారు. ఈ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనించాలి.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

**గంభీరావుపేట / :** గంభీరావుపేట మండల వ్యాప్తంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అంబేద్కర్ సంఘాలు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, అధ్యక్షతన డా" బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సర్పంచ్, మల్లుగారి పద్మ నర్సా గౌడ్, తాసిల్దార్ మారుతి రెడ్డి.బీసీ సంక్షేమ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నేతలు అంబేద్కర్ సంఘాల బీసీ సంఘాల మైనార్టీ నాయకులు విద్యావంతులు. యు వకులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. , సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ మాట్లాడుతూ డాక్టర్"బి ఆర్ అంబేద్కర్ అంటే ప్రత్యేకంగా పరిచ యం చేయనక్కర్లేదు. చరిత్రలో ఆయనకంటూ కొన్ని పేజీలను సొంతం చేసుకున్న వ్యక్తి అంబేద్కర్. స్త్రీ విద్య కోసం, దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి. ఈ నెల అంటే ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి. ఆయన అసలు పేరు భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్. ఈయన 1891లో మధ్యప్రదేశ్‌లోని మోవ్ అనే గ్రామంలో పుట్టారు. అంబేద్కర్ వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త. అంతేకాదు మన భారత రాజ్యాంగం రూపకల్పనలో క్రీయశీలక పాత్ర పోషించిన వ్యక్తి అని తెలిపారు, బిసి నాయకులు పర్శ,





హన్మండ్లు. మాట్లాడుతూ అంబేద్కర్‌కి ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం ఉన్నాయి. బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఈ తరం కచ్చితంగా తెలుసుకోవాలి. ఆయన అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని అందరూ కచ్చితంగా అర్థం చేసుకోవాలి. ఒక దళిత కుటుంబంలో పుట్టి.. ఎంతో కష్టపడి చదువుకుని ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. మేధస్సుతో పాటు.. మానవత్వం కూడా ఉన్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారు అని అన్నారు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూఅంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగానే కాదు.. సమాజంలో మార్పు కోసం పాటుపడ్డ ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అంబేద్కర్.అలాగే రాజకీయ నియంతృత్వాన్ని సామాజిక నియంతృత్వంతో పోల్చలేం. ప్రభుత్వాన్ని ధిక్కరించే రాజకీయవేత్త కంటే, సమాజాన్ని ఎదిరించే పౌరుడే ధైర్యశాలి.మతమార్పిడి ఎప్పుడూ ఉజ్వల భవిష్యత్తును అందించదు. జ్ఞాన మార్పిడి వల్ల మాత్రమే అది సాధ్యమవుతుంది. అందుకు అంబేద్కర్ జీవితమే ఒక నిదర్శనం!ఈ కార్యక్రమం లో అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు,, మాల మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిశెట్టి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు, ప్రభాకర్. లక్కం నాంపల్లి.
ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ పార్టీల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు

## మీ కాలేయంలో సమస్య ఉన్నదా.. అయితే ఈ ఫుడ్స్‌తో కాపాడుకోండి..



మనిషి శరీర అవయవాల్లో కాలేయం చాలా ముఖ్యమైనది. ఇది మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంలో, రక్త సరఫరాను మెరుగు పర్చడంలో, శరీరంలో ఇన్‌ఫెక్షన్‌ల తగ్గించడంలో తోడ్పడుతుంది. ఈ విధంగా జీవక్రియల్లో లివర్‌ది కీలక పాత్ర. కాబట్టి మనం లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కాలేయం మన శరీరంలో 500 రకాలకు పైగా జీవక్రియలను నిర్వహిస్తుంది. అయితే మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా కొన్ని సందర్భాల్లో కాలేయం డామేజ్ అవుతుంది. అయితే ఆహారపు అలవాట్లను మారు ్చకోవడం ద్వారా లివర్‌ను కాపాడుకోవచ్చు. అవేంటో తెలుసుక ుం దాం..పాలకూర, మెంతికూర, కొత్తిమీర లాంటి ఆకు కూరలను తీసుకుంటే లివర్ పనితీరు మెరుగుపడుతుంది. అలాగే బ్లూ బెర్రీలు, స్ట్రా బెర్రీలు లాంటి బెర్రీ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కాలేయాన్ని డ్యామేజ్ కాకుండా చూస్తాయి. లివర్ వాపును కూడా తగ్గిస్తాయి. దాంతో లివర్ పని తీరు మెరుగు పడుతుంది. మనం తినే ఆహారంలోని పోషకాలను లివర్ సరిగ్గా శోషిస్తుంది.
కనుక నాన్ వెజ్‌ను తక్కువగా తీసుకోవాలి. అయితే చేపలను ఎక్కువగా తీసుకోవచ్చు. ఎందుకంటే వాటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడంవల్ల కూడా లివర్ పనితీరు మెరుగుపడుతుంది. లివర్ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చు. రోజూ పసుపును ఆహారంలో భాగం చేసుకుంటే లివర్ వ్యాధులు తగ్గుతాయి.రోజూ రాత్రిపూట పాలలో కొంచెం పసుపు కలిపి తాగితే లివర్ పనితీరు మెరుగుపడుతుంది. రోజూ తగినంత నీళ్లు తాగడం వల్ల కూడా లివర్ పనితీరును మెరుగుపర్చుకోవచ్చు. ఈ విధంగా పలు చిట్కాలను పాటిస్తే లివర్‌ను ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దాంతో లివర్ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. అల్లనేరేడు పండ్లు కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎంతగానో సహాయం చేస్తాయి. నేరేడు పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే గ్రేప్ జ్యూస్, బీట్ రూట్ జ్యూస్, ఉసిరికాయ జ్యూస్, అలోవెరా జ్యూస్ కూడా తాగవచ్చు. ఇవన్నీ లివర్‌కు ఎంతగానో మేలు చేస్తాయి. లివర్‌లోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కానీ నాన్ వెజ్ ఎక్కువగా తినడం వల్ల లివర్ పనితీరు
మందగిస్తుంది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' లో భాగంగా ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించాలి**

**– ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్14 :**రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,కుల సంఘాల నాయకులు,ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని,సమానత్వం,సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శ మని తెలిపారు.యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేగ





నియంత్రణ,హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు.బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి. చట్టాలు ఏ విధంగా ఉండాలి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు.ప్రతి ఒక్కరు చదువుకోవాలి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియ ుజేశారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల నెలకొల్పి బడుగు బలహీన వర్గాలు,అన్ని కులాల పిల్లలు అందరూ ఒకే దగ్గర ఉండి చదువుకునేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి విద్యను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన సిద్ధాంతం అంబేద్కర్ జని అదే సిద్ధాంతాన్ని నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా పలువు కుల సంఘ నాయకులు, వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చా రన్నారు.సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఫిరం ,కోళ్ల శివ,వార్డెన్ చెన్నయ్య,జెట్టి ధర్మరాజు,గుట్ట విజయ్, ఎగిరిప ల్లి కాశన్న,అంతటికాశన్న, కొత్తపల్లి శివప్ర సాద్ ,ప్ర భాకర్,జానయ్య,కొత్త శ్రీనివాసులు,రమేష్ బహుదూర్,జెట్టి వెం కటేష్,డా. రమేష్ చంద్ర,గుంపల్లి అశోక్,జ యశంకర్,చ ం టి, నివాసులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్‌ను తగ్గించడంలో జీరా వాటర్, మేథీ వాటర్‌లలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..



సహజ గృహ చికిత్సలు ఎలా పనిచేస్తాయో పూర్తిగా అర్థం కాకముందే రోజువారీ జీవితంలో భాగమవుతాయి. జీరా వాటర్, మేథీ వాటర్ కూడా అలాంటి ప్రసిద్ధ పానీయాలే. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి చాలామంది వీటిని ఉపయోగిస్తున్నారు. ఈ రెండు పానీయాలు తరతరాలుగా నమ్మకం పొందిన పదార్థాల నుండి తయారవుతాయి, ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. అయితే రక్తంలో చక్కెరను తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం విషయంలో ఇవి ఒకే విధంగా పనిచేయవు. అందుకే ఏది మెరుగ్గా పనిచేస్తుందో తెలుస ుకోవాలనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కనుక జీరా వాటర్, మేథీ వాటర్‌లలో ఏది మెరుగ్గా పని చేస్తుందో వైద్యులు వివరిస్తున్నారు.జీరా వాటర్ ఏం చేస్తుంది..?జీరా వాటర్ రక్తంలో చక్కెర నియంత్రణలో పలు ప్రయోజనాలు అందిస్తుంది. 2017లో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన క్లినికల్ ట్రయల్ ప్రకారం, జీలకర్రలో ఉన్న యాంటీ డయాబెటిక్ లక్షణాలు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, ఎహెచ్1సి స్థాయిలను గణనీయంగా తగ్గించాయి. దీని వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా వినియోగించగలుగుతుంది. అదేవిధంగా జీరా వాటర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ (2023)లో వచ్చిన సమీక్ష ప్రకారం, ఇది జీర్ణ ఎంజైమ్స్‌ను ఉత్తేజితం చేస్తుంది. మెరుగైన జీర్ణక్రియ వల్ల గ్లూకోజ్ రక్తంలోకి నెమ్మదిగా విడుదలై, భోజనం తర్వాత చక్కెర ఒక్కసారిగా పెరగకుండా ఉంటుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల వాపు తగ్గుతుంది. దీని వల్ల మెటబాలిజం సక్రమంగా పనిచేసి రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి సహాయపడుతుంది. అలాగే కార్బోహైడ్రేట్ల విభజనను ఆలస్యం చేయడం ద్వారా భోజనం తర్వాత చక్కెర స్థాయిల పెరుగుదలను నియంత్రిస్తుంది. ఉదయం వేడి జీరా వాటర్ తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ చేసి మెటబాలిక్ సమతుల్యతను మెరుగుపరుస్తుంది.
మేథీ వాటర్ అయితే..మరోవైపు, మేథీ వాటర్ రక్తంలో చక్కెర నియంత్రణలో మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. మేథీ గింజల్లో సాల్యూబుల్ ఫైబర్, ముఖ్యంగా గ్యాలాక్టోమన్నాన్ ఎక్కువగా ఉంటుంది. ఇది గట్ (జీర్ణవ్యవస్థ)లో జెల్ లాంటి పదార్థంగా మారి గ్లూకోజ్ శోషణను నెమ్మదిగా చేస్తుంది. 14 క్లినికల్ ట్రయల్స్‌పై చేసిన మెటా అనాలిసిస్ ప్రకారం, మేథీ వాటర్ వినియోగం ఎహెచ్1సి, ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలను గణనీయంగా తగ్గించింది. మేథీలో 4–హైడ్రాక్సీఐసోల్యూసిన్ అనే సంయోగం ఉండి, ఇన్సులిన్ విడుదలకు సహాయపడుతుంది. దీని వల్ల రక్తంలో చక్కెరను సమర్థవంతంగా తగ్గించవచ్చు. అలాగే ఇది తృప్తి భావాన్ని పెంచి ఎక్కువగా తినే అలవాటును తగ్గిస్తుంది, తద్వారా రోజంతా చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మేథీ వాటర్ లిపిడ్ ప్రొఫైల్‌ను కూడా మెరుగుపరుస్తుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో వచ్చిన అధ్యయనం ప్రకారం, ట్రైగ్లిసరైడ్స్, ఎల్డీఎల్, టోటల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తీసుకుంటే ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను మెరుగుపరచడంలో ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుంది.ఏవి ఉపయోగకరం..?ఈ విధంగా జీరా వాటర్, మేథీ వాటర్ రెండింటికీ తమ ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. జీరా వాటర్ జీర్ణక్రియను మెరుగ ుపరచి, వాపును తగ్గించి, భోజనం తర్వాత చక్కెర పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ట ఆవిష్కరణలో ఎస్సీ కాలనీల యువత చరిత్ర సృష్టి...

**– ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఎస్సీ కాలనీ యువత ఘన కృషి**

**అశ్వాపురం ఏప్రిల్ 14::**అశ్వాపురం ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీల యువత కీలక పాత్ర పోషించి, తమ ఐక్యత, కృషి, నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.విగ్రహాన్ని ప్రతిష్టాపించాలనే చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు దళిత సంఘాల నాయకులతో పాటు యువత ముందుండి శ్రమించారు. ఆర్థిక సహాయం నుండి శారీరక శ్రమ వరకు ప్రతి దశలోనూ యువత భాగస్వామ్యం కావడం విశేషం. తమ సామర్థ్యాన్ని చూపుతూ, సమాజంలో తమ స్థానాన్ని మరింత బలంగా చాటారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో నిలవడం, ఆ వర్గాల గౌరవాన్ని మరింత పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహం కేవలం ఒక శిల్పం కాదు, అది సమానత్వం, స్వాభిమానం, హక్కుల కోసం సాగిన పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఎస్సీ కాలనీల



యువత చూపిన ఐక్యత అందరికీ ఆదర్శంగా నిలిచింది. కులమత భేదాలు లేకుండా సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా వారు అందించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, యువత చూపిన చొరవ భవిష్యత్తులో మరింత సామాజిక మార్పులకు దారితీస్తుందని పేర్కొన్నారు. దళితుల ఐక్యతతోనే సమాజంలో మార్పు సాధ్యమని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం అశ్వాపురంలో ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోగా, ఎస్సీ కాలనీల యువత చేసిన సేవలను అందరూ ప్రశంసించారు. వారి కృషి సమాజానికి స్ఫూర్తి దాయకంగా మారింది.ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీల యువత చుంచు రామ్మూర్తి,గద్దల రామకృష్ణ,ఇసంపల్లి కృష్ణ, చుంచు ప్రవీణ్,చెట్టిపల్లి భాస్కర్,మామిడాల శివయ్య,చుంచు సందీప్,మురికిపూడి అశోక్,చుంచు సాంబశివరావు,గద్దల ఏడుకొండలు,కొమ్ము రాంబాబు,ఎంపెల్లి వెంకన్న,కనుకు నాగేశ్వరావు,కాలవ శాంసన్,మేకల భాస్కర్,చెట్టి సురేష్,ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్ నగర్‌లో అంబేద్కర్ 135వ జయంతి: మర్రి శశిధర్ రెడ్డి ఘన నివాళులు




**హైదరాబాద్ ఏప్రిల్ 14:**
సనత్ నగర్ డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ 60 ఫీట్ రోడ్డులో గల శ్రీ వైష్ణవి డిజిటల్ స్టూడియో వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అహుద్యయా మాలా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ మాజీ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి మరియు ఆయన తనయుడు పురురావారెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మర్రి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛను కల్పించిందని పేర్కొన్నారు. "అంబేద్కర్ గారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని, చదువు, సంఘటితం, పోరాటం అనే మార్గంలో ముందుకు సాగాలి. ఆయన సిద్ధాంతాలు ఈ రోజు కూడా మా సమాజానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహుద్యయా మాలా వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కుంట సత్యనారాయణ, ప్రెసిడెంట్ పెరుమాండ్ల నరేందర్, రాసూరి రవిశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై, వేడుకలను విజయవంతం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ వేడుకలు స్థానికంగా మంచి సందిశ్చరణకు దారితీశాయి.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- భావితరాలకు ఆదర్శప్రాయుడు డా బి.ఆర్.అంబేద్కర్ - మాజీ ఎమ్మెల్యే**





**పరిగి ఏప్రిల్ 15 :** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్, జయంతిని పురస్కరించుకొని పరిగి పట్టణంలో ని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం.. అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త.. విభిన్న సంస్కృతుల భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**- సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్ - ప్రజా గిరిజన సంఘాల**

పరిగి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జయంతిని పురస్కరించుకొని పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాసంఘాలు గిరిజన సంఘాల నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డా. బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప విద్యావంతుడు ఆంబేద్కర్ అని అన్నారు.

**- ముజాహిద్ పూర్, లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

కుల్కచర్ల : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువశక్తి యువజన సంఘం నాయకులు, ముజాహిద్ పూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప మహానభవుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.

**- అయినా పూర్, లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

దోమ : భారత రత్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమవుతామని ఐనాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జయంతి వేడుకల్లో భాగంగా అంబేద్కర్, విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి తన ప్రజ్ఞా మేదస్సుతో స్వయం కృషితో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మానవతావాదని అని వారి సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖుధావన్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పూల మాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ యాదయ్య**



**పరిగి ఏప్రిల్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఖుధావన్ పూర్, గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పరిగి మండలం ఖుధావన్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు బడటంతో పాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి అన్నారు. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు,**

**- 7వ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె**



**వికారాబాద్ ఏప్రిల్ 14 :** విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, స్టాండింగ్ ఆర్డర్ 1947 జీవోను రద్దు చేసి ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీ ఎస్ ఈ బి. రూల్స్ లను ఆర్టిజన్ కార్మికులకు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొని కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కరణం ప్రహ్లాద్ రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. అయినా కూడా ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవడంలో విఫలమైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు మేము పోరాడుతామని ఆయన తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సంస్థలో చాలి చాలని జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని వారికి తప్పకుండా ఏపీ ఎస్వీబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2026 పిఆర్సి కూడా అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన బిజెపి పార్టీ పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మహేష్ కుమార్,బుచ్చి రెడ్డి, బాల్ రాజు, అక్తర్ అలి ,శేఖర్, మెమిన్, వెంకటయ్య, సతిష్, ఆంజనేయులు, నర్సిములు,శ్రీశైలం, పరామేష్ ,సంతోష్, రాజ్ కుమార్, సురేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను కాపాడు మహా ప్రభో

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రైతుల వినతి**

**- ఇండస్ట్రియల్ పార్క్ కొసం రైతుల పొట్ట కొట్టొద్దు..**

**- ఎమ్మెల్యే ను కలిసిన కడ్లాపూర్ సర్పంచ్, రైతులు**





**పరిగి ఏప్రిల్ 15 :** ఇండస్ట్రియల్ పార్కు పేరుతో దౌర్జన్యంగా వ్యవసాయ భూములను తీసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహానికి వినతి పత్రం అందజేసిన కడ్లాపూర్, రాపోలు, రైతులు, వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్, రాపోలు, రైతుల భూములను ఇండస్ట్రియల్ పార్కు పేరుతో రైతుల నుండి దౌర్జన్యంగా భూసేకరణ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రకు నిరసనగా నోటిఫికేషన్, ను వెంటనే రద్దు చేయాలని కడ్లాపూర్, రాపోల్, రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 22 వ రోజుకు చేరింది. కానీ ఇప్పటివరకు జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే వారిని సందర్శించిన దాఖలాలు లేవు, మంగళవారం రాజ్యాంగ నిర్మాత భరతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా కడ్లాపూర్, రాపోల్, రైతులు మాకు ఎలాంటి ఇండస్ట్రియల్ పార్కులు వద్దు మా భూములు కాపాడాలని ఆవేదన వ్యక్తం చేస్తూ పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా రెండు గ్రామాలలో చిన్న సన్న కారు రైతులే ఉన్నారు. వారికి ఉన్న కాస్త వ్యవసాయ భములను ఇండస్ట్రియల్, పార్క్ పేరుతో దౌర్జన్యంగా భూములు, తీసుకునేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నిజంగా ప్రజలు, రైతుల మేలు కోరితే ఈ అసంబద్ధమైన భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని రైతులు, కోరారు.

**- వ్యవసాయ భూములు లాక్కోవద్దు ఎమ్మెల్యేకు రైతుల వినతి**

ఇండస్ట్రియల్, పార్కు కోసం కార్పొరేట్ సంస్థలకు గతంలో సేకరించిన భూములను అప్పగించండని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కి వినతి పత్రం అందజేసిన కాడ్లాపూర్, సర్పంచ్, పులేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య, గ్రామ రైతులు, వికారాబాద్ జిల్లాలో టీజీఐఐసి దగ్గర ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన 320 ఎకరాల భూమి ఉంది. లగచర్ల, లో రైతుల నుండి సేకరించిన భూమి ఉంది. అ భూముల్లో ఇండస్ట్రియల్, పార్కు, లు ఏర్పాటు చేసుకోండి దయచేసి మా భూములను కాపాడండి అంటూ స్థానిక ఎమ్మెల్యే, ను వేడుకున్నారు. ఈ భూములే మాకు జీవనాధారం వాటిని కోల్పోతే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమన్నారు. తక్షణమే భూ సేకరణ ప్రక్రియను నిలిపి వేసి, ఇప్పటి వరకు జారీ చేసిన నోటిఫీకేషన్, ను రద్దు చేయాలని,
ఎమ్మెల్యే, ను కోరారు.

# వేసవిలో ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..



వేసవికాలం ప్రారంభమైన వెంటనే ఉష్ణోగ్రతలు పెరగడం, చెమట ఎక్కువగా రావడం, డీహైడ్రేషన్, ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరగడం సహజం. ఈ సమయంలో శరీర రోగనిరోధక వ్యవస్థ మరింత కష్టపడి పని చేయాల్సి ఉంటుంది. చాలా మంది తీసుకునే ఆహారం ఈ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ఆహారాలు ఇమ్యూనిటీని బలహీనపరచడం మాత్రమే కాకుండా జీర్ణ సమస్యలు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం అధిక కొవ్వు, వేయించిన ఆహారాలు మెటబాలిక్ ఎండోటాక్సీమియాకు దారితీస్తాయి, దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం దెబ్బతిని రోగనిరోధక శక్తి తగ్గుతుంది.ఈ ఆహారాలు వద్దు..వేసవిలో ఇమ్యూనిటీని మెల్లగా దెబ్బతీసే ఆహారాల్లో మొదటిగా డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ ఉన్నాయి. పకోడీలు, చిప్స్ వంటి అధిక నూనె ఉన్న పదార్థాలు జీర్ణక్రియను మందగింపజేస్తాయి. వేడి కాలంలో వీటిని తీసుకుంటే అలసట, అసిడిటీ, పొట్టలో అసౌకర్యం పెరుగుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం దెబ్బతింటే అది నేరుగా ఇమ్యూనిటీపై ప్రభావం చూపుతుంది. అలాగే చక్కెర పానీయాలు, స్వీట్లు కూడా ప్రమాదకరమే. కోల్డ్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ జ్యూసులు, డెజర్ట్స్ తాత్కాలికంగా చల్లదనం ఇస్తున్నట్లు అనిపించినా, అధిక చక్కెర రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. న్యూట్రియెంట్స్ జర్నల్‌లో వచ్చిన అధ్యయనం ప్రకారం గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సింపుల్ షుగర్లు వైట్ బ్లడ్ సెల్స్ పనితీరును తగ్గిస్తాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే సామర్థ్యం తగ్గుతుంది.ప్యాక్ చేయబడిన, ప్రాసెస్డ్ ఫుడ్స్ అయితే..ప్రాసెస్ చేసిన, ప్యాకేజ్డ్ ఆహారాలు కూడా ఇమ్యూనిటీకి హానికరం. వీటిలో ప్రిజర్వేటివ్స్, అధిక ఉప్పు, అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థ బ్యాలెన్స్‌ను దెబ్బతీసి శరీరం ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తిని తగ్గిస్తాయి. అందుకే వేసవిలో వీటిని తగ్గించడం మంచిది. అధిక కెఫీన్ ను తీసుకోవడం కూడా ప్రమాదకరం. కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తీసుకుంటే డీహైడ్రేషన్ పెరుగుతుంది. జర్నల్ ఆఫ్ ఆక్యుపేషనల్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ ప్రకారం అధిక కెఫీన్ శరీరంలో మెటబాలిజం, హార్ట్ రేట్ పెంచి వేడి పరిస్థితుల్లో శరీరంపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. దీని వల్ల హీట్ ఎగ్జాషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అదే విధంగా అత్యధికంగా మసాలా ఆహారం తీసుకోవడం కూడా సమస్యలకు దారితీస్తుంది. మిరపకాయల్లో ఉండే క్యాప్సైసిన్ శరీరంలో వేడి భావనను పెంచి చెమట ఎక్కువగా రావడానికి కారణమవుతుంది. ఇది అసిడిటీ, కడుపులో మంట వంటి సమస్యలను కలిగించే అవకాశాలు ఉంటాయి.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకల

**- పూల మాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ కవిత రాజు నాయక్**



**కుల్కచర్ల ఏప్రిల్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దాస్య నాయక్ తండాలో, ఘనంగా నిర్వహించారు. మంగళవారం కుల్కచర్ల మండలం దాస్య నాయక్ తాండ గ్రామంలో గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత రాజు నాయక్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత రాజు నాయక్, మాట్లాడుతూ.. దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ నూరి బాయి తుక్యా నాయక్,గ్రామ పెద్దలు హరిలాల్ నాయక్ బొంరెస్పెట్ విద్యఅధికారి,హరిచందర్ ఉపాధ్యాయులు,గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ జాటోవత్ శంకర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ కొర్ర రాజు,మండల బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్,పటేల్చేరుతండాసర్పంచ్ తుల్సిరామ్,వాల్యానాయక్ తండా సర్పంచ్ నర్సిములు, అంబేద్కర్ వారసులు గుండా రాజు,కిష్టయ్య,గ్రామ వార్డు సభ్యులు,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు కొర్ర రవి,చందర్, నేనావత్ రాజు, శంకర్, హన్మంత్,బాల్సింగ్,కారంతోథ్ రవి,మోహన్,హన్మంతు,రమేష్ గ్రామ పెద్దలు,మహిళా పాల్గొన్నారు.

# 20 ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22



ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం. కేవలం ప్రస్తుతం సీజన్లోనే 5 మ్యాచ్‌ల్లో 200 పరుగులు సాధించి 263.15 స్ట్రైక్ రేట్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్‌ను ఎదుర్కొన్న మొదటి బంతికే సిక్స్ బాదడం, జోష్ హేజిల్‌వుడ్ వంటి విదేశీ పేసర్లపై ఆధిపత్యం చలాయించడం వైభవ్ ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో వైభవ్ డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో మొదటి వైఫల్యం. ఈ క్రమంలోనే మాజీ క్రీడాకారుడు సైమన్ డల్ వైభవ్‌కు ఓ ముఖ్యమైన హెచ్చరిక చేశాడు. 15 ఏళ్ల వయసులో వచ్చే స్టార్‌డమ్, డబ్బు అతనిని తప్పుదోవ పట్టించకూడదని, మేనేజ్‌మెంట్ కంపెనీల స్వార్థానికి బలవ్వకుండా తన కెరీర్ సుదీర్ఘంగా సాగేలా చూసుకోవాలని సూచించాడు. వైభవ్ తనపై వచ్చిన విమర్శలను పక్కన పెట్టి, ఐర్లాండ్ పర్యటనలో సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# బుమ్రాకు రవిచంద్రన్ అశ్విన్ మద్దతు



ముంబై ఇండియన్స్ ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. గత ఐదు ఐపీఎల్ ఇన్నింగ్స్‌ల్లో అతడు ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ఈ వికెట్ల కరువు రెండు సీజన్ల పాటు కొనసాగుతోంది. ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్‌తో పాటు, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్ లేకుండానే వెనుదిరిగాడు. అయితే, ఈ గణంకాలపై టీమ్ ఇండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరంగా స్పందించాడు. బుమ్రాను విమర్శించడం సరికాదని, ఆయన విలువ.. వికెట్లలో కాకుండా పరుగుల నియంత్రణలో ఉందని స్పష్టం చేశాడు.తాజా గణాంకాల ప్రకారం, బుమ్రా ఏకంగా 122 బంతుల నుండి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇదే అత్యంత సుదీర్ఘమైన వికెట్ లేని సమయం. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్లు దక్కించుకోలేకపోయాడు. తాజాగా ఆదివారం వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లోనూ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి వికెట్ లేకుండానే ఇన్నింగ్స్ ముగించాడు. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 20 ఓవర్లలో 240 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, ముంబై బౌలర్లలో బుమ్రానే అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడం విశేషమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బుమ్రా వికెట్లు తీయడం లేదనే చర్చ జట్టు ప్రయోజనాలను దెబ్బతీస్తుందని అశ్విన్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నాడు. వాంఖడే వంటి హై-స్కోరింగ్ వేదికలపై వికెట్ల కోసం ప్రయత్నించడం కంటే, పక్కాగా యార్కర్లు వేస్తూ పరుగుల ప్రవాహాన్ని అడ్డుకోవడం చాలా ముఖ్యమని అన్నాడు. బుమ్రా చేస్తున్నది అదేనని, ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తూ పరుగులు ఇవ్వకుండా ఒత్తిడి పెంచడం వికెట్లు తీయడం కంటే విలువైనదని అశ్విన్ వివరించాడు. టీ20 క్రికెట్‌లో బౌలింగ్ అనేది భాగస్వామ్యంతో కూడిన పని అని, ఒక ఎండ్‌లో బుమ్రా ఒత్తిడి పెంచితే మరో ఎండ్‌లో వికెట్లు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశాడు. వరుసగా వికెట్లు దక్కకపోయినా, బుమ్రా తన ఎకానమీ రేటును మాత్రం అద్భుతంగా మెయింటైన్ చేస్తున్నాడు. కేవలం రెండు మ్యాచ్‌ల్లో తప్ప మిగిలిన అన్ని సందర్భాల్లోనూ ఆయన ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. రికార్డు స్కోర్లు నమోదవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8 లేదా 9 ఎకానమీతో బౌలింగ్ చేయడం ఒక గొప్ప విషయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే బుమ్రా ఇచ్చే ఈ ఎకానమీ సపోర్ట్ చాలా అవసరం. వికెట్లు ప్రజెంట్ రాకపోయినా, తదుపరి మ్యాచ్‌ల్లో బుమ్రా ఖచ్చితంగా తన సత్తా చాటుతాడని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. మరోవైపు ఇప్పటివరకు టోర్నీలో నాలుగు మ్యాచ్ లు ఆడిన ముంబై.. కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలుపొందింది. దీంతో 8వ స్థానంలో ప్రజెంట్ నిలిచింది.

# రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా ఇది అసంబద్ధం.సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు. అద్భుతం.'అని క్రిష్ శ్రీకాంత్ కొనియాడాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 216 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో 4 సిక్స్‌లతో 28), సలీల్ అరోరా(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. డోనవన్ ఫెరీరా(44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 69), రవీంద్ర జడేజా(32 బంతుల్లో 5 ఫోర్లతో 45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో అరంగేట్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4/34), సకీబ్ హుస్సేన్(4/24) నాలుగేసి వికెట్లు తీయగా.. ఎషాన్ మలింగా(2/31) రెండు వికెట్లు పడగొట్టాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించాడు.

## ఏప్రిల్ 17న హైదరాబాద్‌కు
# ప్యాట్ కమిన్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో తీపి కబురు అందింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ త్వరలోనే జట్టుతో చేరబోతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయంతో జోరు మీదున్న హైదరాబాద్‌కు, కమిన్స్ రాక మరిన్ని ఆశలను చిగురింపజేస్తోంది.గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం. గతేడాది జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు. కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్



రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# 19ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో చరిత్ర సృష్టించిన ప్రఫుల్



అరంగేట్ర యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ అద్భుత ప్రదర్శనతో సొంతగడ్డపై ఆరెంజ్ ఆర్మీ అద్భుత విజయం నమోదు చేసింది. ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థి రాజస్థాన్‌ను 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 216 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అయితే సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ ఘనత ప్రఫుల్, సాకిబ్‌కే దక్కుతుంది. ఐపీఎల్ కెరీర్‌లో ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే ఈ రేంజ్ ప్రదర్శన చేసిన ప్రఫుల్, సాకిబ్ అసలు ఎవరు అని ఫ్యాన్స్ నెట్టింట వెతుకుతున్నారు. 24 ఏళ్ల ప్రఫుల్ మహారాష్ట్రకు చెందిన బౌలర్. అతడు తన అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టి ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రఫుల్ హింగ్ ముఖ్యంగా ఫుల్ ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో సహా ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్‌ను పెలియన్ చేర్చి, 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మూడు వికెట్లు పడగొట్టింది మాత్రం ప్రఫులే. సాకిబ్ హుస్సెన్ బిహార్‌కు చెందిన క్రికెటర్. గతేడాది జరిగిన మినీవేలంలో అతడిని సన్‌రైజర్స్ రూ.30 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. 2024లో కేకేఆర్ సాకిబ్‌ను కొనుగోలు చేసినా బరిలో దింపలేదు. దీంతో సాకిబ్ సత్తా చాటుకోవడానికి ఇన్నేళు పట్టింది. గతేడాది జరిగిన డొమెస్టిక్ లీగుల్లో సాకిబ్ బుల్లెట్ లాంటి బంతులు సంధించి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. దీంతో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ దృష్టిలో పడ్డాడు. ఇక ఐదో మ్యాచ్‌లో అవకాశం దక్కించుకున్న అతడు ఈ ఛాన్స్‌ను రెండు చేతులా అందింపుచ్చుకున్నాడు. అతడి టాలెంట్ ప్రపంచానికి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఇద్దరి పేర్లు క్రీడావర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయాయి. ఈ మ్యాచ్‌తో ప్రఫుల్, సాకిబ్ అరుదైన లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. ఐపీఎల్ అరంగేట్రంలోనే 4 వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో నిలిచారు. ఇప్పటిదాకా ఈ ఘనత ఐదుగురు బౌలర్లు సాధించారు. గతంలో షాదాబ్ జకాతి, అశ్వని కుమార్, పాల్ వాల్థాటి ఈ ఫీట్ సాధించారు. వీళ్లంతా ఈ ఘనత అందుకున్ననాటికి అన్‌క్యాప్డ్ ప్లేయర్లు కావడం విశేషం. సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 భారీ ఛేదనలో బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనోవన్ ఫెరీరా (69), రవీంద్ర జడేజా (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు.



## నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్ : కెరీర్‌పై మళ్లీ ఫోకస్

గతంలో రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడ్డ నివేదా తాజాగా మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్న రజిత్ మళ్లీ సినిమాల్లో బిజీ కావాలనుకుంటున్న నివేదా 'మెంటల్ మదిలో', 'చిత్రలహరి' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు విరామం ఇచ్చి ఇప్పుడు మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, బిజినెస్ మేన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడి 2023లో వెండితెరకు దూరమయింది. పెళ్లి చేసుకోబోతున్నట్టు ఇద్దరూ హింట్ కూడా ఇచ్చారు. ఈ తరుణంలో మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ సినిమాల్లో బిజీ అవ్వాలని నిర్ణయించుకుంది. గతంలో స్టార్ హీరోలతో నటించిన నివేదా... ఇప్పుడు కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా (క్యారెక్టర్ రోల్స్) చేయడానికి సిద్ధమని మేకర్స్‌కు సందేశాలు పంపుతున్నట్టు సమాచారం.

ప్రేమ కోసం, ఎదుగుతున్న కెరీర్‌ను పణంగా పెట్టిన నివేదా పరిస్థితిని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్న నటి కాబట్టి ఆమెకు మంచి కమ్‌బ్యాక్ లభిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

## రూటు మార్చిన ఎంఎస్ రాజు


ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.




## డ్రాగన్ లో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

-----




## తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

### : 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.





## హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com